## గొల్లపల్లి గ్రామ దీర్ఘకాలిక భూ రెవెన్యూ సమస్య పరిష్కారం.






బుధవారం 17 జూన్ 2026 పేజీలు : 8

# పూర్తికాని సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు



- ఎడమ కాలువ సీసీ పనుల్లో పురోగతి కరువు
- మంత్రులు సమీక్షించినా ఎక్కడి పనులు అక్కడే
- ప్రస్తుతం ప్రాజెక్టులో 5 టీఎంసీల నీళ్లు
- 40 వేల ఎకరాల్లో సాగుపై ప్రభావం
- ప్రకృతి సహకరిస్తేనే పంటల సాగు
- ఆందోళనలో రైతులు



5

## మహిళలు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


### మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి

మహిళలు బ్యాంకుల ద్వారా అందించే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో పట్టణ సమాఖ్య కార్యాలయంలో సమీక్ష సమావేశం మెప్మా టీఎంసీ బి. అనిత ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల మంజూరు, వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాల అందజేత, ప్రధానమంత్రి స్వనిధి పథకం అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వి. ప్రశాంతి మాట్లాడుతూ.. మహిళలు వడ్డీ లేని రుణాలను వినియోగించుకుని చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు.



# గడువు పొడిగింపు: హైకోర్టు

**హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును 2026 జులై 15 వరకు తెలంగాణ హైకోర్టు పొడిగించింది.


GOVERNMENT OF TELANGANA
EDUCATION DEPARTMENT

అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీ.ఓ. ఎం.ఎస్. నెం. 252 మరియు దాని సవరణలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్లను ఎవశ్రీఖఅస్త్రుఱఖ ఖతీఒఐ ఔశీతీఎఱఅన్ల జీశీబతీఱశ్రీఖఠం ఖీవఎవతీఫ్ఱశీఐ మరియు ఇతరులు దాఖలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ, కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్ సదుపాయాలను కొనసాగించాలని వారు కోరారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది ఢ్ఱతీఙ్ ాశ్రీఱ ఖష్ఱఖఱ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం, ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో నెలపాటు పొడిగించాలని హైకోర్టు నిర్ణయించింది. దీంతో ప్రస్తుతం చెల్లుబాటులో ఉన్న అన్ని అక్రిడిటేషన్ కార్డులు 2026 జులై 15 వరకు కొనసాగుతాయని కోర్టు స్పష్టం చేసింది.

**జర్నలిస్టులకు తాత్కాలిక ఊరట**

హైకోర్టు నిర్ణయంతో తెలంగాణ వ్యాప్తంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు అధికారిక కార్యక్రమాలకు అంతరాయం లేకుండా హాజరుకావచ్చు. అలాగే అక్రిడిటేషన్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలు కూడా కొనసాగుతాయి. దీంతో వారి వృత్తి నిర్వహణలో ఎలాంటి అంతరాయం ఉండదు.

ఇదిలా ఉండగా, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ఒక మధ్యంతర దరఖాస్తు (×త్వతీశ్రీశీఎఙశీతీఎ ాజాజూశ్రీఱఎఫ్ఱశీఱ) కూడా దాఖలు చేశారు. ఇందులో అక్రిడిటేషన్ కోసం అందిన దరఖాస్తుల సంఖ్య, జారీ చేసిన కార్డుల సంఖ్య, తిరస్కరించిన దరఖాస్తులు మరియు వాటి కారణాల పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ కోరారు. ఈ అంశంపై తదుపరి విచారణలో కోర్టు పరిశీలించనుంది.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ాఎవఎ +ప్లశీబంవ వీశీఫ్ట్రఱబఎఎఱఱ హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, శాశ్వత పరిష్కారం కోసం తమ న్యాయ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను 2026 జూలై 22కు వాయిదా వేసింది. అప్పటి వరకు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటుపై అనిశ్చితి లేకుండా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించింది.

ఈ పరిణామం రాష్ట్రంలోని మీడియా వర్గాలకు ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా భావిస్తున్నారు. అక్రిడిటేషన్ విధానాలు, వాటి అమలుపై ఉన్న సందేహాలు మరియు ఆందోళనలను కూడా ఈ కేసు మరోసారి వెలుగులోకి తీసుకువచ్చింది.

# ఇందిరమ్మ ఇల్లు అసలైన నిరుపేదలకు చెందాలని డిమాండ్

**ఆత్మ నిర్భార్ మహిళ యోజన సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అయినాహాస్పి పూర్ణిమ**



**జహీరాబాద్, జూన్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అయినాహాస్పి పూర్ణిమ ఒక ప్రకటనలో మాట్లాడడం జరిగింది. ఆత్మ నిర్భార్ మహిళలకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ వారికి ఆసరాగా నిలుస్తామని ఆత్మ నిర్భార్ మహిళలందరికీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలని అందే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రజల ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఓటు తన్నుకొని ఈరోజు అసలు అయినా బీదవారికి ఏం దక్కిందని ప్రశ్నించడం జరిగింది. ఇల్లు లేని అసలైన నిరుపేదలు ఎవరు ఉన్నారని కొద్దిగా క్షేత్రస్థాయిలో అధికారులు క్షుణంగా పరిశీలించి అసలైన నిరుపేదలు ఎవరు ఉన్నారని పరిశీలించి వారికి మంజూరు చేయాలని ఆత్మ నిర్భార్ కమిటీ తరఫున హస్పి పూర్ణిమ డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు వరకు ఏ ఒక్క పూర్తిస్థాయిలో ఏ ఒక్క పథకం వర్తించలేదని తెలుపుతూ ఇతవు పలికారు. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఉన్నవారికి కాకుండా కొద్దిగా నిరుపేదల వైపు చూస్తూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం పథకాలు వర్తింప చేయాలని అసలు ఈరోజు ఏ ఒక మహిళ ఈరోజు వరకు సంతోషంగా లేదు ప్రతిఒక్క బీద మహిళలకి అండగా ఉంటామని చెపుతున్న నాయకులు ఈరోజు ఏమైందని అసలు పథకాలు నాయకులకేనా బీదవారిక అసలు ఎవరికి చెందాలి పేదవారు. పేద వాళ్ళకే ఉండాలి ఇప్పటికైనా పేద ప్రజలను అండగా నిలబడాలని ప్రతి ఒక్క మహిళకు అండగా ఉండి అవసరమైన ప్రతి మహిళకి పరిశీలన చేసి అధికారులను నిలదీసి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కార్యాచరణ చేసి ముందుకు సాగుతామని సమయం అయితే త్యాగానికైనా సిద్ధంగా ఆత్మ నిర్భార్ సభ్యులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని అవసర మైతే ధర్నాలు చేసి అసలైన నిరుపేదలకు చందే విధంగా పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రకటిస్తా మనిహాస్పి పూర్ణిమ మహిళలందరికీ తెలపడం జరిగింది.

## బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత

**మాల మహానాడు హత్నూర మండల అధ్యక్షులు పల్వంచ రాజీవ్ గాంధీ**




హత్నూర 16 జూన్ (ప్రజాజ్యోతి) పాల్వంచ రాజీవ్ గాంధీ (మాల మహానాడు హత్నూర మండల అధ్యక్షులు) గ్రామం కొన్యాల హత్నూర మండల్ సంగారెడ్డి జిల్లా స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ మరియు చెర్మన్ లయన్ ఐతీ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఈరోజు ఐతీ. బి .ర్ . అంబేద్కర్ నేషనల్ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,పాల్వంచ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ మండలంలోని దళిత సామాజిక వర్గంలో ఉన్న యువత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒకరు పాటించావాల్సిన అవసరం ఉందని చెప్పారు,అంబేద్కర్ రాసిన రాజ్యాగం ని ప్రతి ఒకరు తెలుసుకోవాలని విద్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు తెలియచేసారు. భవిష్యత్తు లో అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకు వెళ్తానని చెప్పారు.కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియచేసారు.

## స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని కాపాడాలి

**పట్టణ 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్**



**జహీరాబాద్, జూన్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని కాపాడాలని 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ అధికారు లను కోరారు. తన వార్డు పరిధిలో ఉన్న మురుగు కాలువలను మంగళవారం స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ తగ్గుతోందని అభిప్రాయపడ్డారు. పారిశుద్ధ్య సిబ్బంది తక్కువగా ఉండటమే అందుకు కారణంగా పేర్కొన్నారు. మురుగు కాలువలు, రహదారు లపై చెత్త పేరుకుపోవడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సిబ్బందిని పెంచితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 300ల మంది పారిశుద్ధ్య కార్మికులు అవసరం ఉండగా 120 మంది ఉన్నారని అన్నారు. దీని వల్ల పరిసరాల పరిశుభ్రతపై ప్రభావం పడుతోందన్నారు. ఈ విషయమైన జిల్లా, మున్సిపల్ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయడంతో పాటు స్వచ్ఛ భారత్ స్ఫూర్తి కాపాడినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు.

# మహిళలు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**– మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 16:** మహిళలు బ్యాంకుల ద్వారా అందించే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో పట్టణ సమాఖ్య కార్యాలయంలో సమీక్ష సమావేశం మెప్మా టీఎంసీ బి. అనిత ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల మంజూరు, వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాల అందజేత, ప్రధానమంత్రి స్వనిధి పథకం అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వి. ప్రశాంతి మాట్లాడుతూ.. మహిళలు వడ్డీ లేని రుణాలను వినియోగించుకుని చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. వ్యాపారాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు మరియు వీధి వ్యాపారుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ బి. అనిత, పట్టణ సమాఖ్య ఆర్పీలు, ఓబీలు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో కౌన్సిల్ సమావేశం

## టిఫిన్ సెంటర్లు, ధాబాలు రెస్టారెంట్ల యజమానులతో అవగాహన సదస్సు



**జహీరాబాద్, జూన్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ల యజమాను లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సమావేశానికి రాజేశ్వర్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ సంగారెడ్డి జిల్లా, డా.పృధ్వి ని మెడికల్ ఆఫీసర్ జహీరాబాద్ హాజరు కావడం జరిగింది. ఇట్టి సమావేశంలో, సూచనలను నిబంధనాల గురించి వివరించారు. తమ దుకాణాలలో మరియు చుట్టుపక్కల డెంగ్యూ, మలేరియా మరియు అతిసారం వంటి కాలానుగుణ వ్యాధులను నివారించ దానికి పరిశుభ్రత, సరైన పారిశుధ్యాన్ని పాటించాలి. ఘన వ్యర్థాలను సరైన పద్ధతిలో పారవేసేలా చూసుకోవాలని అన్నారు. రోడ్లు, మురుగు కాలువలు, మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం మాను కోవాలి మున్సిపల్ మార్గదర్శకాల ప్రకారం చెత్తబుట్టలను ఉపయోగించాలని చెప్పారు. తడి, పొడి వ్యర్థాలను వేరు చేయాలనారు. వంటగదులు, ఆహార తయారీ ప్రదేశాలలో పరిశుభ్రమైన పరిస్థితులను పాటించాలి. రోడ్లు, ఫుట్ పాత్‌లు, బహిరంగ ప్రదేశాలను ఆక్రమించడం మానుకోవాలి. మురుగునీటిని బహిరంగ రోడ్లు పై కాకుండా మురుగు కాలువల్లోకి వదులుకోవాలి. వ్యాపార లైసెన్సులు, ఆహార భద్రతా లైసెన్సు, కార్మిక లైసెన్సులను పొందాలనీ అన్నారు. అన్ని ఆహార భద్రతా నిబంధనలు మున్సిపల్ నియమాలను పాటించాలి. ప్రజల ఆరోగ్యం పరిశుభ్రతను కాపాడటంలో మున్సిపల్ అధికారులకు సహకరించాలి. మున్సిపల్ నియమ నిబంధన లను ఉల్లంఘించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో యజమాను లందరూ సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## 12 ఏళ్లలో ఎమ్మెల్యే చేయలేనిది..

## బీజేపీ కృషితో 4 కోట్ల స్కూల్ నిర్మాణం!

**మదీనాగూడా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణానికి భూమిపూజ**

**విర్టుసా ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధులతో ఆధునిక భవనం**

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్ పాల్గొనడం**

**శేరిలింగంపల్లి:** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల పునర్నిర్మాణానికి మంగళవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. విర్టుసా (ఎతితీబిబీబిజ) ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులను వినియోగించేందుకు ముందుకు వచ్చిన విర్టుసా ఫౌండేషన్‌ను అభినందించారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "12 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే చేయలేని పనిని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో బీజేపీ నాయకుల కృషితో సాధించగలిగాం. బీజేపీ మాటలతో కాదు.. చేతలతో చేసి చూపించే పార్టీ. మదీనాగూడా పాఠశాల పునర్నిర్మాణం ఇందుకు నిదర్శనం" అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరిన్ని సంస్థలు సి.ఎస్.ఆర్ నిధులతో

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సరిపోను డాక్టర్లను తక్షణమే నియమించాలి

**డాక్టర్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం**

**సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్**



**జహీరాబాద్, జూన్ 16(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కనీసం సరిపోను డాక్టర్లు లేక ప్రజానీకం పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే డాక్టర్లను నియ మించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సమస్య పై సూపరింటెండెంట్ తో చర్చించిన సందర్భంగా డాక్టర్లు లేకపోవడంతో గర్భవతు లుగా ఉన్న పేద మహిళలకు సిజేరియన్లు చేయలేక పేద ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నా రని పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం విఫలం అయిందని తక్షణమే డాక్టర్స్ అందుబాటులోకి తేకుంటే పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమస్య కలెక్టర్, డిసిహెచ్ దృష్టికి తీసుకెళ్ళి చర్చించా లని డాక్టర్లు వచ్చేలా చూడాలని కోరారు. కలెక్టర్, డిసిహెచ్‌ఎస్ దృష్టికి తీసుకెళ్తామని సూపరెంట్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమొద్దీన్, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**కృష్ణాపూర్:. ప్రధాన ఉపాధ్యాయుడు జగన్మోహన్ రెడ్డి కల్హేర్..**



**16.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని క్రిష్ణాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే గరిష్టంగా పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయబడినట్లు తెలిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెః.ఎం ) జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ముఖ్య లక్ష్యమన్నారు. పిల్లలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందజేయటం ద్వారా వారి తరగతి అభ్యాసంలో కంటిన్యూటీ కల్పించబడుతుందని, ఇది చదువు ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.
అతను ఇంకా చెప్పారు: ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు, శిక్షణా సంపదలు మరియు పాఠ్య ప్రమాణాలను మెరుగుపరుస్తున్నదని. పాఠ్యపుస్తకాలసరఫరా సమయానికి జరిగేలా తదుపరి చర్యలు తీసుకుంటామని. స్థానిక సంఘాలు మరియు ఉపాధ్యాయుల సహకారం వల్ల విద్యార్థులపై ఫోకస్ పెరిగిందని. అందరూ---పేరెంట్స్, ఉపాధ్యాయులు, మరియు గ్రామస్తులు---ఈ కార్యక్రమాన్ని స్వాగతించి, పిల్లల చదువుకు ఇది ఒక వరమని అభిప్రాయపడ్డారు.

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతం. కల్వ్ ర్. ఏం. ఈ. ఓ. బి. సురేష్.



**కల్వ్ ర్. 16.జూన్ ప్రజా జ్యోతి** కల్వ్ ర్ లోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ప్రజా పాలకుల బడిబాట చర్యలైన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబైంది. ఈ కార్యక్రమాన్ని కల్వ్ ర్.ఏం ఈ. ఓ.. బి. సురేష్ నేతృత్వంలో రూపొందించి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ముఖ్యోద్దేశ్యం విద్యార్థులలో పాఠపఠనం పై ఆసక్తిని పెంచడం, సమూహ సంకేతాలలో స్వతంత్రంగా పాల్గొనే నైపుణ్యం మరియు తెలుగు అక్షరాల పై స్థిరమైన పట్టు కల్పించడం అని ప్రకటించారు. స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి తరగతుల వారీగా విద్యార్థులను సమూహంగా నిర్వహించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఏం . ఈ. ఓ.. బి. సురేష్ మాట్లాడుతూ, పాఠశాల లో కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తులో ముఖ్య పాత్ర పోషిస్తాయి. సురక్షిత, చురుకైన వాతావరణంలో సాంఘిక విద్య, గ్రూప్ లెర్నింగ్ ద్వారా బాలలు మెరుగైన అవగాహన పొందతారు" అని పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు రాజు.. రెడ్డి. ప్రసన్న తదితరులు ఉపాధ్యాయులు. పాలొగొన్నారు విద్యార్థుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ బృందం కుటుంబాలను కూడా విద్యార్థుల విజయం అవలంబిం చమని కోరుతూ, ఇలాటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.

## సన్న వడ్ల రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్..

### వ్యవసాయ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!

**హైదరాబాద్ :** తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికత వినియోగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో బోనస్ అందించే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడంతో పాటు రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి వివరాలను సేకరించాలని, ధాన్యం దిగుబడులపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వ్యవసాయ సేవల్లో ఉపయోగించాలని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించి, విత్తనాల సరఫరా నుంచి ధాన్యం కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేయాలని, యాప్ ద్వారా బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ

## గొల్లపల్లి గ్రామ దీర్ఘకాలిక భూ రెవెన్యూ సమస్య పరిష్కారం.

భూ సమస్య పరిష్కారం చేసి పట్టా పాస్ పుస్తకాలు అందజేసిన తాసిల్దార్ అశోక్.

దీర్ఘకాలిక భూ సమస్యలు ఉంటే రైతులు నేరుగా సంప్రదించండి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ రైతులు (గొల్ల చంద్రకళ, గొల్ల రామకృష్ణ, గొల్ల మనిషా, గొల్ల ప్రవళిక, గొల్ల యాదయ్య, గొల్ల ఆంజనేయులు) సర్వేనెంబర్ 182,189, 198,186 లో గల భూ సమస్య దాదాపు 20 సంవత్సరాలు నుండి పెండింగ్ మోటేషన్ విస్తీర్ణం 3 ఎకరాల 20 గుంటల భూ సమస్య పరిష్కారం కాక తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బంది పడ్డారు. తాసిల్దార్ అశోక్ ఈ సమస్యపై దృష్టి సాధించి క్షేత్రస్థాయిలో రికార్డులను కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించి పై అధికారుల అనుమతి పొంది నిబంధనల ప్రకారం లబ్ధిదారుల కుటుంబ సభ్యుల పేర్లపై పెండింగ్లో ఉన్న మోటేషన్ సమస్య పరిష్కారం చేసి మంగళవారం పట్టా పాస్ పుస్తకాలు రైతులకు తాసిల్దార్ అందజేశారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలు మండల పరిధిలోని ఏ గ్రామంలో ఉన్న క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి కుటుంబ వివరాలు సేకరించి న్యాయబద్ధంగా రావలసిన వారికి భూ సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన భూ సమస్య పరిష్కారం కాలేదని 20 సంవత్సరాల తర్వాత పెండింగ్లో ఉన్న భూ సమస్య పరిష్కారం చేసి పట్టా పాస్ పుస్తకాలు అందజేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి తాసిల్దార్ మండలంలో ఉండి మా భూ సమస్య పరిష్కారం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఈ నెల 23,24 న గురు పీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

## హాజరు కానున్న హిమాలయ గురువు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 16 :** అనతి కాలంలోనే భక్తులతో విశేష పూజలు అందుకుంటూ,భక్తుల యొక్క కొంగు బంగారం గా వీరాజిల్లుతూ ఇక్కడికి వచ్చే భక్తుల మనోవాంఛలు నెరవేర్చే కోవెలగా కేవలం సంవత్సర కాలంలో శ్రీ గురు పీఠం ప్రత్యేక గుర్తింపు పొందింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో కొలువైన శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల విగ్రహ,యంత్ర ప్రతిష్ట జరుపుకొని సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 23 న మంగళవారం,24 న బుధవారం రోజులల్లో శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా,వైభవోపేతం వేడుకలు నిర్వహించనున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రముఖ యజుర్వేద వేద పండితులు,శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వామనశర్మ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23 మంగళవారం నవమి రోజున ఉదయం 9 గంటలకు కార్యక్రమ సంకల్పం మహా గణపతి పూజ,పుణ్యాహవాచనం,ఋత్విష్వవరణం,పంచగవ్య ప్రాశన,నవగ్రహ మఖము,వాస్తు మండల ప్రతిష్ట,ప్రధాన దేవతా మండల సర్వతో భద్ర మండల స్థాపన.ఇదే రోజున మధ్యాహ్నం 3 గంటల నుండి నవగ్రహ,వాస్తు,మండల దత్తాత్రేయ సాయిబాబా మూలమంత్ర హోమము,సర్వతో భద్ర మండల హోమాలు,సాయంత్రం 6 గంటలకు ప్రదోష మహా పూజ "విశేష హారతి" 'మంత్ర పుష్పము' భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.అదేవిధంగా





ఈ నెల 24 బుధవారం దశిమి రోజున ఉదయం 8 గంటల నుండి మూల దేవతా మూర్తులకు విశేష ఫల పంచామృత అభిషేకం గంగా,గోదావరి జలాలతో విశేష వేద సూక్తములతో మహా అభిషేకం పూజ 12 గంటల 30 నిమిషాలకు హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ కరకమలములతో మహా పూర్ణాహుతి,విశేష హారతి మంత్రపుష్పం ఆతరువాత భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం,ఆ తదుపరి భక్తులకు అన్నదానం,అలాగే హిమాలయ సంత్ పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ 'పాదపూజ,భక్తులకు గురు సందేశం,పరమ గురువుల ఆశీస్సులు అందజేయబడతాయని వామన శర్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగాని శివకుమార్ గౌడ్,అర్చకులు శాస్త్రుల శ్రీహర్షశర్మ, నటరాజ శర్మ లతోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పూర్తికాని సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు

**పుల్కల్ :** మరమ్మతుల పేరిట అధికారులు నీటిని దిగువకు వదలడంతో సింగూరు ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. సింగూరు ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 29.91 కాగా, ప్రస్తుతం 5 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయి. మనదేశంపై ఈసారి ఎల్‌నినో ప్రభావం ఉంటుందని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ విభాగం అధికారులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈసారి ఆశించిన స్థాయిలో వానలు కురవకుంటే సింగూర్ ఆయకట్టు కరువు కోరల్లో చిక్కుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఆయకట్టు కింద పంటలు సాగుకు నోచుకోక రైతులు, రైతు కూలీల ఉపాధి దెబ్బతినే అవకాశం ఉంది. సింగూర్ ప్రాజెక్టు నీటిమట్టం రోజురోజుకు పడిపోతుండడంతో రైతులు విత్తనాలు వేయాలంటేనే బిక్కుబిక్కుమంటున్నారు. పంటలు వేయాలంటే ఎప్పుడు వర్షం పడుతుందోనని ఆకాశం వైపు రైతులు ఎదురు చూస్తున్నారు. భారీ వర్షాలు కురి సి, ఎగువ నుంచి వరద వస్తేనే సాగు,తాగునీటికి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు. సింగూర్ ప్రాజెక్టు గేట్ల దగ్గర రివిట్‌మెంట్ కుంగిపోయి పగుళ్లు ఏర్పడింది. దీంతో మరమ్మతులు చేపడుతున్నారు. ఈ పనులు కేవలం 20 శాతం మాత్రమే పూర్తయ్యాయి. దీంతో ఈ వానకాలం ప్రాజెక్టులో 8 టీఎంసీలకు మిం చి నీళ్లను నిల్వచేసే పరిస్థితి ఉండదు. ఇదే జరిగితే ఆయకట్టు కింద క్రాప్ హాలిడే తప్పదు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే..**

గతేడాది ఎగువ నుంచి సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఫ్లో ఎక్కువగా వచ్చింది. అయినప్పటికీ అధికారులు అనుకున్న మేర నీటిని నిల్వచేయలేకపోయారు. సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుంటే రాబోయే రోజు ల్లో ముప్పు తప్పదని డ్యామ్‌సేఫ్టీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ప్రభుత్వం వేగంగా స్పందించి మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేయించలేదనే విమర్శలు ఉన్నాయి.రాష్ట్ర మంత్రులు పలుసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ చివరి వరకు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. కానీ, ఆమేరకు మరమ్మతు పనులు జరగలేదు. ఇప్పటి వరకు 20శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రాజెక్టు ఎడమ వైపున 20 శాతం, సుమారు 700 మీటర్ల రివిట్‌మెంట్ పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రాజెక్టు కట్ట తలుపుల దగ్గర 60 మీటర్లు మట్టి పనులు మాత్రమే పూర్తయ్యాయి. కుడి వైపున 70 మీటర్ల పనులు జరిగాయి. కాంట్రాక్టర్లు పనులు వేగంగా చేయడం లేదని తెలిసింది. సుమారు 3 కిలోమీటర్ల మేర పనులు జరిగితేనే ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిని నింపగలరు.

**ఎడుమ కాలువ సీసీ పనులు పూర్తి కాలే..**

సింగూరు ప్రాజెక్టు అంతర భాగంలో పనులు ఇలా ఉంటే, ప్రాజెక్టు ఎడుమకాలువ పనుల పరిస్థితి అలాగే ఉన్నాయి. పుల్కల్, అందోల్, చౌటకూర్ మండలాలకు 37,500 ఎకరాలకు సాగునీరు అందించే ఎడమ కాలువ సీసీ లైనింగ్ పనులు ఇంకా పూర్తికాలేదు. గంతంలో ఈ కాలువ కింది పంటలకు క్రాప్ హాలిడే ప్రకటించారు.

ఈసారి కూడా అదే పరిస్థితి తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగూరు ప్రాజెక్టు లోపలి భాగంలో మరమ్మతుల పనులు కొనసాగాలంటే ప్రాజెక్టులో నీటినిల్వ సా మర్థ్యం 8 టీఎంసీలు మించరాదు. అంతకంటే ఎక్కువ నీళ్లు నిల్వ చేస్తే పనులు చేయ డం సాధ్యం కాదు. నీటి నిల్వపై ప్రస్తుతం కమిటీ అధికారులు మరోసారి సమావేశమై ప్రాజెక్టు స్థితిగతులను అధ్యయనం చేయనున్నట్లు తెలిసింది. వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరదను నిల్వ చేయాలా, లేక దిగువకు వచ్చిన నీరు వచ్చినట్లే వదిలాలా అనే దానిపై సమీక్ష సమావేశం అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.





**హైదరాబాద్ తాగునీటి కోసం**

ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో నీటిమట్టం బాగా తగ్గడంతో హైదరాబాద్ తాగునీటి అవసరాలకు తీసుకెళ్లే పైపులైన్లకు నీళ్లు అందడం ఖష్టమవుతున్నది. దీంతో అధికారులు ప్రత్యేక మోటర్లను బిగించి పైప్‌లైన్ ద్వారా నీటిని తోడేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సమస్యలు వస్తాయని గతంలోనే ప్రత్యేకమైన మూడు పైపులైన్లు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా తాగు నీరు అం దించనున్నారు.

ఈ మోటర్ల ద్వారా నెలకు సుమా రు 1.2 టీఎంసీల నీరు దిగువకు వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి కోసం అందోల్ నియోజక వర్గంతో పాటు సంగారెడ్డి, మెదక్ నియోజక వర్గాలకు కూడా ఇక్కడి నుంచే నీరు సరఫరా అవుతుంది. దీంతో ప్రాజెక్టులోని నీళ్ల త్వరలో అయిపోయి ఎడారిలా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ప్రాజెక్టు మరమ్మతులు సకాలంలో పూర్తికాక పోవడంతో పంటలు సాగుకు నోచుకోక రైతులు నష్టపోయే అవకాశం ఉంది.

**40 వేల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం**

సింగూర్ ప్రాజెక్టు కింద సంగారెడ్డి జిల్లాలో పుల్కల్, చౌటకూర్, అందోల్, సదాశివపేట మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. సింగూరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా సదాశివపేట మండలంలోని 8 గ్రామాల్లో 2,500 ఎకరాలకు సాగునీరు అం దించాల్సి ఉంది. ఎడమ కాలువ ద్వారా పుల్కల్, అందోల్, చౌటకూర్ మండలాల్లో 37,500 ఎకరాలకు సాగునీరు అందించాలి.కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టు నీరు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో వానకాలం సాగుపై రైతులు ఆందోళన చెందుతున్నారు. వానలు బాగా కురిస్తే బోరుబావులు ఉన్న రైతులు వరి సాగుచేసే అవకాశం ఉంది.